ప్రజాశక్తి

శనివారం 23 డిసెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కౌలు రైతుకు మొండిచేయి!

పంటనష్టం పరిహారంలో సిసిఆర్‌సి నిబంధనలు - ఈ-క్రాప్‌లో నమోదు కాని వారికి దక్కని అవకాశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మిచౌంగ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను గుర్తించి సంబంధిత రైతులకు ఉదారంగా సాయం అందించాలనే ప్రభుత్వం పెద్దల మాటలు కార్యరూపం దాల్చడం లేదు. పంట నష్టం పరిశీలన, నివేదికలు రూపొందించిన అధికారులు వీటిని మంగళవారం నుంచి శుక్రవారం వరకు సచివాలయాల్లో రైతుల వివరాలను సోషల్‌ఆడిట్ పేరుతో ప్రచురించారు. అయితే వీటిలో ఎక్కువ మంది కౌలురైతుల పేర్లు కన్పించడం లేదు.

పెదకాకాని మండలం నంబూరులో తుపాను కారణంగా పొలంలో నిలిచిన నీటిని బయటకు పంపే ప్రయత్నంలో సాగుదారు (ఫైల్)

గుంటూరు జిల్లాలో 38,283 మంది, పల్నాడు జిల్లాలో 52,819 మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు ఇచ్చారు. సిసిఆర్‌సి పొందని రైతులు రెండు జిల్లాల్లో కలిపి మరో 80 వేల మంది వరకున్నారు. పంట నష్టం జరిగిన పంటలనుఈ-క్రాప్‌లో నమోదు చేసుకున్న రైతులనే అధికారులు పరిగణలోకి తీసుకున్నారు. దీంతో కొన్నిచోట్ల కౌలురైతులకు బదులు భూ యజమానులు పరిహారం పొందటానికి అర్హులయ్యారు.

పెదనందిపాడు, కాకుమాను, మేడికొండూరు, ఫిరంగిపురం తదితర మండలాల్లో సిసిఆర్‌సి కార్డులు లేక ఎక్కువ మంది కౌలురైతులు పరిహారం పొందలేకపోయారని తెలిసింది. సిసిఆర్‌సికి అంగీకరించని భూ యజమానులు సంబంధిత పొలంలో సాగు చేసిన పంట వివరాలను తమ పేరుతో ఈ-క్రాప్ నమోదు చేయించుకున్నారు. పంట నష్ట పరిహారం రైతుల ఖాతాలలో జమ అయితే వారు కౌలు రైతుకు ఈ సొమ్ము ఇవ్వడం ధర్మం అని అధికారులు చెబుతున్నారు. సిసిఆర్‌సిలు లేని వారి పేర్లను నమోదు చేయలేమని అధికారులు ఖరాఖండిగా చెప్పారు.

కొంత మంది రైతులకు సంబంధించి కౌలు కొంత భూమి, సొంతంగా కొంత భూమి సాగు చేశారు. పూర్తిగా కౌలుకు భూమి తీసుకుని సాగు చేసిన వారు ఉన్నారు. వీరిలో ఎక్కువ మందికి సిసిఆర్‌సి కార్డులు లేవు. వాస్తవంగా పొలంలో ఏ రైతుంటే ఈ రైతును సర్వే నంబరు, ఆధార్ కార్డు ప్రకారం నమోదు చేయాలని ప్రభుత్వం చెబుతోంది. భూ యజయాని కంటే కౌలు రైతులకు పెట్టుబడి ఎక్కువ అవుతోంది. కౌలు, ఇతర పెట్టుబడి కలిపి వరికి ఎకరానికి రూ.50 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. మిర్చికి లక్ష వరకు పెట్టుబడి పెట్టారు. రెండు

▶ 2లో

గుంటూరు నిరసనలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

ఎంపీల సస్పెన్షన్‌ను ఎత్తేయాలి

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా విలేకర్లు

146 మంది ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను అక్రమంగా సస్పెండ్ చేయడం దేశ చరిత్రలో మాయని మచ్చ అని వామపక్షాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు అన్నారు. ఎంపీల సస్పెన్షన్‌పై దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా శుక్రవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసనలు తెలిపారు. ఇందులో భాగంగా గుంటూరులోని శంకర్ విలాస్ సెంటర్‌లో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, విసికె, జనతాదళ్ తదితర పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె.మస్తాన్‌వలి, విసికె పార్టీ నాయకులు జయసుధ, జనతాదళ్(యు) జిల్లా అధ్యక్షులు ఎన్.సాంబశివరావు మాట్లాడుతూ

నరసరావుపేటలో నిరసన

పార్లమెంట్‌పై జరిగిన దాడిని ప్రశ్నించిన ప్రతిపక్ష ఎంపీలను పార్లమెంట్ నుండి అప్రజాస్వామికంగా సస్పెండ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఈ చర్యను దేశ ప్రజలంతా

▶ 2లో

నృత్య ప్రదర్శనలో విద్యార్థులు

2లో

కేరింతల మధ్య ముగిసిన బాలోత్సవం

నేడు, రేపు పల్నాడు బాలోత్సవాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శని, ఆదివారాల్లో నిర్వహించే జిల్లాస్థాయి బాలోత్సవాన్ని (పిల్లల పండుగ) జయప్రదం చేయాలని పల్నాడు బాలోత్సవం కమిటీ అధ్యక్షులు, ఆక్స్ఫర్డ్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ రాజారెడ్డి కోరారు. నరసరావుపేటలోని స్థానిక రావిపాడు రోడ్డులోని ఆక్స్ఫర్డ్ స్కూల్‌లో బాలోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నరసరావుపేటలోని పిఎన్‌సి అండ్ కెఆర్ కళాశాల ఆవరణలో బాలోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం 9 గంటలకే

▶ 2లో

నేడు నంది నాటకాల శుభారంభం

- 29 వరకు కొనసాగనున్న నాటకోత్సవాలు - ఏర్పాట్లు పూర్తి
- రాజకీయాలతో ప్రమేయం లేకుండా విజేతల ఎంపిక : పోసాని కృష్ణమురళి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వివరాలు వెల్లడిస్తున్న పోసాని కృష్ణమురళి

నాటక రంగానికి పుట్టిల్లయిన గుంటూరులో 22వ 'నంది నాటకోత్సవాలకు' ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం ఉదయం 9 గంటలకు బలిజేపల్లి లక్ష్మీకాంతం కళా ప్రాంగణంలో (శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం)లో నాటకోత్సవాలను రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రారంభించనున్నారు. ఈ పోటీల్లో 73 అవార్డులు గెలుచుకోవడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 38 నాటక సమాజాల నుంచి 1200 మంది కళాకారులు పాల్గొంటున్నారు. వీరి నాటక ప్రదర్శనలు పరిశీలించి వాటికి స్వర్ణ, రజత, కాంస్య నందుల విజేతలను ఎంపిక చేయడానికి 15 మంది న్యాయ నిర్ణేతలు హాజరవుతున్నారు. థియేటర్ స్టేజి పైన ప్రత్యేక లైటింగ్, సౌండ్ ఏర్పాటు కోసం 'సురభి' వారిచేత

▶ 2లో

అంగన్‌వాడీల రాస్తారోకో

11వ రోజుకు సమ్మె - ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహం

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట రహదారిపై, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని గడియారస్తంభం సెంటర్లో

రాస్తారోకో చేశారు. గుంటూరులో సమ్మెకు మద్దతుగా లబ్ధిదారులు ఎర్రచీరలు ధరించి, కోలాటం ప్రదర్శించి ఉత్సాహం నింపారు. సిఐటియు అనుబంధ యూనియన్ల ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతుగా కలెక్టరేట్ నుండి నగరంపాలెం మీదుగా సమ్మె శిబిరం వరకూ ర్యాలీ నిర్వహించారు. నరసవుపేటలో రాస్తారోకోను నిలురించాలని పోలీసులు

పోలీసులు భావించినా అంగన్వాడీలు వినలేదు. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు. 45 నిమిషాల అనంతరం నాయకులతో పోలీసులు మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు. దీంతో అంగన్వాడీలు ప్రదర్శనగా ధర్నా చౌక్‌కు వెళ్లి సమ్మె శిబిరంలో

▶ 2లో

అంగన్‌వాడీల రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి)

నిరసనను కొనసాగించారు. గుంటూరులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మెపై ఫుడ్ కమిషన్ చైర్మన్ అనుచిత వ్యాఖ్యలు చేయటం తగదన్నారు. కాన్వెంట్ టీచర్ల కంటే ఎక్కువ ఇస్తున్నామని, అంగన్ వాడీలు అసలు టీచర్లే కాదని వ్యాఖ్యానించేటప్పుడు వారు చేస్తున్న పనిని కూడా గుర్తించాలన్నారు. ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు రూ.లక్షల జీతం ఎందుకని ప్రశ్నించారు. త్వరలో ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందో తెలియదని, కానీ ఈ సమయంలో రూ.450 కోట్లతో వైజాగ్‌లో ప్రభుత్వం క్యాంపు కార్యాలయం నిర్మించారని, కానీ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని అంటే నిధులు లేవని చెబుతున్నారని విమర్శించారు. జీతాలు పెంచటానికి ఇది సరైన సమయం కాదని చెబుతున్న మంత్రి.. సరైన ముహూర్తం ఏదో చెప్పాలన్నారు. ప్రభుత్వం చేయాలనుకున్న అన్ని పనులకూ నిధులు విడుదల చేస్తున్నా అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్యం చూపుతోందని మండిపడ్డారు. సమ్మెకు ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.బసవలింగారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం గుంటూరు నగర తూర్పు, పశ్చిమ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ముత్యాలరావు, పి.దీవెనరావు, ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి జి.శంకర్, ముఠా కార్మికులు వెంకటేశ్వర్లు, అపార్ట్‌మెంట్స్ వాచ్‌మెన్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎ.నికల్సన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమానికి యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి టి.రాధ అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ, ప్రాజెక్ట్ అధ్యక్షులు చినవెంకాయమ్మ, నాయకులు శ్యామల, భారీగా అంగన్వాడీలు పాల్గొన్నారు. నరసరావుపేట సమ్మె శిబిరంలో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న శ్రమను ప్రభుత్వం గుర్తించాలని, ఇప్పటికైనా స్పందించి డిమాండ్లను అంగీకరించాలని కోరారు. లేకుంటే సమ్మె మరింత ఉధృతంగా కొనసాగుతుందని హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించడం చేతకాని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ తనిఖీల పేరుతో సెంటర్‌కు వెళ్ళినపుడు అంగన్వాడీలను ఇష్టారీతిగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సమ్మెకు సంఘీభావంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ 10 రోజులుగా సమ్మె చేస్తున్నా అంగన్వాడీలు సమస్యల గురించి పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీలకు ఎంసిపిఐయు నాయకులు రెడ్ బాష సంఘీభావం తెలిపారు.

కౌలు రైతుకు మొండిచేయి!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల పరిధిలో 1.40 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం జరిగినట్టు అధికారులు నిర్ధారించారు. శనగ పంట ప్రాథమిక దశలో ఉన్నందున పరిహారం వచ్చే అవకాశం లేదని అధికారులు తెలిపారు. రెండు జిల్లాల పరిధిలో 30 వేల ఎకరాల్లో శనగ సాగు చేయగా తిరిగి వారికి విత్తనాలు 80 శాతం సబ్సిడీతో అందిస్తామని చెబుతున్నారు. ఎకరాకు రూ.10 వేల వరకు పెట్టుబడి పెట్టిన శనగ రైతులకు నిరాశ మిగిలింది. పత్తిపంటకు భారీ నష్టం జరిగినా అతి తక్కువగా చూపారు. పల్నాడు జిల్లాతోపాటు గుంటూరు జిల్లాలోని మేడికొండూరు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, పెదనందిపాడు, చేబ్రోలు, పెదకాకాని, తాడికొండ తదితర ప్రాంతాల్లో అధిక వర్షం వల్ల పత్తికి నష్టం జరిగింది. కేవలం ఐదు వేల ఎకారల్లోనే నష్టం జరిగినట్టు అంచనా వేశారు. ప్రధానంగా నష్టం అచనాల నమోదులో జాప్యం కారణంగా పత్తికి జరిగిన నష్టాన్ని అధికారులు గుర్తించలేకపోయారు. కాయ, పూత రాలింది. నేలావాలడంతోపాటు నాణ్యతా తగ్గింది. అయినా నష్టం నమోదు కాలేదు.

కేరింతల మధ్య ముగిసిన బాలోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి కార్పొరేషన్ పరిధిలోని ఎర్రబాలెం డాన్‌బాస్కో హైస్కూల్ ఆవరణలో ఎంఎస్ స్వామినాథన్ వేదికగా రెండ్రోజులుగా నిర్వహిస్తున్న మంగళగిరి - తాడేపల్లి బాలోత్సవం రెండవ పిల్లల పండగ విద్యార్థుల కేరింతల మధ్య ఉత్సాహపూరిత వాతావరణంలో శు క్రవారం ముగిసింది. బహుమతి ప్రదానోత్సవ సభకు బాలోత్సవం మంగళగిరి అధ్యక్షులు వివి ప్రసాద్ అధ్యక్షత వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ప్రాజెక్ట్ చైర్మన్ అనిల్ చక్రవర్తి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను, నిర్వాహకులను అభినందించాచారు.

పోటీల్లో భాగంగా జరిగిన వివిధ పోటీల్లో విద్యార్థులు అబ్బురపరిచే ప్రదర్శనలు, నైపుణ్యాలను కనబర్చారు. లఘు నాటికల రూపంలో రైతుల తరఫున సాధక బాధకాలను తెలిపేలా వారి ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. దేశభక్తిని పెంపొందించే విధంగా కొన్ని నాటికలను, గౌరవప్రవృత్తిని ఎలా పెంపొందించుకోవాలో తెలియచెప్పేలా ప్రదర్శనలలో తెలియజేశారు. సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా కోలాట ప్రదర్శనలను అందించారు. జానపద నృత్యాలతో పాటు శాస్త్రీయ నృత్యాలను చేస్తూ పల్లెటూరు వాతావరణాన్ని తెచ్చిపెట్టారు. సంక్రాంతి పండుగ ముందే వచ్చినంత సందడిని చేశారు. దేశభక్తి అభ్యుదయ గీతాలను ఆలపిస్తూ సమాజంలో ప్రజలు ఉండాల్సిన తీరును అణగారిపోతున్న విలువలను గురించి తెలియజెప్పారు. క్లే మోడలింగ్‌లో చిన్నారులు తమ చిట్టి చేతులతో మట్టి కళాఖండాలను రూపొందించారు. ఉపన్యాసాలు చేయడంలోనూ పద్యభావం తెలియజెప్పడంలోనూ క్విజ్ పోటీల్లోనూ ఎవరికి వారే అన్న తీరుగా తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన అతిథులు.. రాబోయే కాలంలో మరింతగా రాణించాలని వెన్ను తట్టి ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ప్రెసిడెంట్ అందే రేవంత్, రోటరీ క్లబ్ మంగళగిరి ప్రాజెక్టు డైరెక్టర్ అందే మురళి అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కొండలరావు మాట్లాడుతూ బాలోత్సవం ద్వారా విద్యార్థుల్లోని సృజన, వికాసాన్ని వెలికి తీయొచ్చని చెప్పారు. ప్రతి వీధిలో బాలోత్సవాలు జరగాల్సిన ఆవసరం ఉందన్నారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కెవిఎస్‌సాయి ప్రసాద్, అమరావతి బాలోత్సవం వ్యవస్థాపకులు పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ పిల్లలు ఎలక్ట్రానిక్ పరికరాలకు బానిసలుగా మారిపోతున్న

మట్టితో బొమ్మల తయారీలో నిమగ్నమైన విద్యార్థులు

తరుణంలో క్రీడా ప్రాంగణాల్లో, సాంస్కృతిక వేదికల్లో తమ ప్రతిభను బయటకు ప్రదర్శించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలవైపు పిల్లల్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో బాలోత్సవం గౌరవ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, విజె డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పి.రాజశేఖర్, డాన్ బాస్కో హైస్కూల్ ప్రతినిధులు ఫాదర్ పీకే జోష్, హెచ్ఎం ఫాతిమారాణి, బాలోత్సవం కార్యదర్శులు పి శ్రీలక్ష్మి, సింహాద్రి సుమ, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎంపీల సస్పెన్షన్‌ను ఎత్తేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకించాలని కోరారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారిని హెచ్చరించడానికి భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ పార్లమెంట్‌లో పొగబాంబువేసి ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. నేడు స్వతంత్ర భారత దేశంలో బిజెపి పార్లమెంట్ సభ్యుని పాస్‌లతో పార్లమెంట్‌లోకి ప్రవేశించి దాడిచేయడం, భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాసామ్యానికి మాయని మచ్చని, ఈ చర్య దేశ రక్షణకు, దేశ భద్రతకు ముప్పుని అన్నారు. దీనిపై సమాధానం చెప్పలేని ప్రభుత్వం పార్లమెంట్ సభ్యులనే సస్పెండ్ చేసిందని మండిపడ్డారు. ప్రజాసమస్యలపై జరుగుతున్న ఆందోళనలను, ప్రజల ఆలోచనలను దారిమళ్లించటానికే ఇలాంటి చర్యలకు ప్రభుత్వమే పాల్పడుతోందని విమర్శించారు. పార్లమెంట్ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే బేషరుతుగా క్షమాపణలు చెప్పి, సస్పెన్షన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ఎల్.ఈశ్వరరావు, నగర అధ్యక్షులు ఉస్మాన్, ఉడా మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, నాయకులు ఎమ్.ఎ.చిష్టీ, కె.నాగేశ్వరరావు, సిపిఐ నగర కార్యదర్శి మాల్యాద్రి, నాయకులు హనుమంతరావు పాల్గొన్నారు. తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆ పార్టీ మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి, సిపిఐ ఏరియా కార్యదర్శి ముసునూరు సుహాస్ మాట్లాడారు. సిపిఎం నాయకులు ఎ.రంగారావు, కె.శివన్నారాయణ, ఎ.రామారావు, కె.జేమ్స్, కె.బాబు, రవి పాల్గొన్నారు. తెనాలి పట్టణంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ సంయుక్తంగా నిరసన ర్యాలీ నిర్వహించాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చందు సాంబశివుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్, సిపిఐ పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వ రరావు, సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్‌వలి, కాంగ్రెస్ నాయకులు బుల్లయ్య పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలపగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, సిపిఐ పల్నాడు జిల్లా కార్య దర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ పార్లమెంటులో ఘటనపై ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి చర్చించాలని, ప్రధాని, హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాని ప్రశ్నించిన ఎంపీల సస్పెన్షన్ సరికాదన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏపూరి గోపాలరావు, డి.శివకుమారి, జి.పిచ్చారావు, ఇ.లక్ష్మారెడ్డి, కె.రామారావు, ప్రజా సంఘాల నాయకులు రెడ్ బాషా, ఎన్.రామారావు, కోటా నాయక్ పాల్గొన్నారు. పిడుగురాళ్లలో బంగ్లా సెంటర్ నుండి ఐల్యాండ్ సెంటర్ వరకూ వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, భారత్ బచావో, పీడీఎం, ఎంఆర్‌పిఎస్, ఐద్వా నాయకులు టి.శ్రీనివాసరావు, జై కృష్ణనాయక్, కె.శ్రీనివాసరావు, ఎస్కే సర్దార్, ఎలమందరెడ్డి, లక్ష్మణరావు శ్రీనివాసరాజు, పి.సుజాత, సరస్వతి బాయి, లక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, నాగిరెడ్డి, బి.నాగేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, హైదరాలి, సిరి, డి.భూలక్ష్మి పాల్గొన్నారు.

తాడేపల్లి

పిడుగురాళ్ల

తెనాలి

నేడు నంది నాటకాల శుభారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చేయించారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి రాత్రి 10 గంటల వరకు రోజుకు ఐదు విభాగాల్లో 5 ప్రదర్శనలు ఉంటాయి. ప్రవేశం ఉచితం. ప్రేక్షకుల సౌకర్యం కోసం ఆడిటోరియం ఆవరణలో పరిమితంగా 'ఫుడ్ కోర్ట్స్' ఏర్పాటుకు అనుమతిచ్చారు.

నాటకోత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశామని రాష్ట్ర చలన చిత్ర, టీవి, నాటక రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి చెప్పారు. స్టేట్ ఫిల్మ్ టి.వి. థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ టి.విజయ్‌కుమార్‌రెడ్డితో కలసి ఆయన మీడియాతో మాట్లాడుతూ అర్హతున్న వారికే బహుమతుల ప్రదానం చేసేలా పగడ్బందీగా విజేతలను ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. నాటక రంగంలో వివిధ విభాగాల్లో నిష్ణాతులైన వారిని న్యాయ నిర్ణేతలుగా నియమించామన్నారు. నాటకాల ఎంపికలో ప్రభుత్వం, అధికారులు, రాజకీయ నాయకులు ప్రమేయం లేకుండా న్యాయ నిర్ణేతలకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛనిచ్చి నాటికలను ఎంపిక చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్, డాక్టర్ వైఎస్సార్ రంగస్థల పురస్కారాల ఎంపిక బాధ్యతను సైతం పూర్తిస్థాయిలో న్యాయ నిర్ణేతలకే అప్పగించామన్నారు. నంది అవార్డులకు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన 115 నాటకాలను ప్రాథమికంగా నాటక సమాజాలున్న ప్రాంతాలకే వెళ్లి న్యాయ నిర్ణేతలు ప్రదర్శనలు తిలకించి ఐదు విభాగాల్లో 38 నాటకాలను తుది ప్రదర్శనకు ఎంపిక చేశామన్నారు. పద్య నాటకం, సాంఘీక నాటిక, బాలల నాటిక , కళాశాల, విశ్వ విద్యాలయ నాటిక విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శనలకు వివిధ కేటగిరీల కింద 73 అవార్డులను ప్రదానం చేస్తామని చెప్పారు. ప్రదర్శన షెడ్యూల్‌ను సైతం లాటరీ ద్వారానే కేటాయించామన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రదర్శనలు ఇవ్వడానికి వచ్చే వారికి ఏసీ గదుల్లో వసతి సౌకర్యం, భోజన సౌకర్యాలు కల్పించామని, కళాకారులు పూర్తి సామర్థ్యంతో ప్రదర్శనలిచ్చేలా వేదికపై సెట్ ప్రోపర్టీస్, సౌండ్, లైటింగ్ ఏర్పాటు చేయించామని వివరించారు. ఎన్‌టిఆర్ రంగస్థల అవార్డు 2022 విశాఖపట్నంకు చెందిన డాక్టర్ మీగడ రామలింగస్వామి, డాక్టర్ వైఎస్‌ఆర్ అవార్డు-2023 కాకినాడకు చెందిన యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ కాకినాడకు ఎంపిక చేసిన వివరాలను న్యాయ నిర్ణేతలు పోసానికి అందచేశారు. ఈ సందర్భంగా నాటకోత్సవాల ప్రదర్శనల రోజువారి షెడ్యూల్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఎఫ్‌డీసీ మేనేజర్ శేషసాయి, సమాచార శాఖ విశ్రాంత ఆర్‌జేడీ జాన్సన్, గుంటూరు సమాచార శాఖ ఉప సంచాలకులు అబ్దుల్ రఫీక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రభాకరరెడ్డి , రెడ్‌క్రాస్ జిల్లా వైస్ ఛైర్మన్ రామచంద్రరాజు పాల్గొన్నారు.

నేడు, రేపు పల్నాడు బాలోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభమై ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతాయని చెప్పారు. ఏకకాలంలో 9 వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, మరో 4 వేదికలపై అకడమిక్ ఈవెంట్లు జరుగుతాయని వివరించారు. 65 ఈవెంట్లలో జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్ విభాగాల్లో ఈ పోటీలుంటాయన్నారు. పోటీలు ముగిసిన వెంటనే విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు. పోటీల్లో పాల్గొనటానికి వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులకు భోజన, ఇతర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో బాలోత్సవం కమిటీ ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు షేక్ మహమ్మద్ గౌస్, కోయ రామారావు, షేక్ మస్తాన్‌వలి, అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు, ఈవెంట్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను మార్చినా గెలవలేరు : శ్రావణ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎమ్మెల్యేల మార్పు వల్ల వైసిపి గెలుస్తుందని ఆ పార్టీ నాయకులు భ్రమలలో ఉన్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువగళం నవశకం సభ విజయవంతం కావడంతో సిఎం జగన్ దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయాడన్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో టిడిపి జనసేన ఆధ్వర్యంలో తిరుపతి, అమరావతి నగరాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో ఎమ్మెల్యేల సీట్లను మార్చి రాజకీయ క్రీడకు తెరలేపారని పేర్కొన్నారు. సిఎం జగన్‌ను మార్చడానికి ప్రజలు పూర్తిగా సిద్ధమైపోయారని తెలుసుకున్న ముఖ్యమంత్రి తన తప్పులను ఎమ్మెల్యేల మీద మోపుతున్నాడని తెలిపారు. . ఈ విషయం ప్రతిఒక్కరు గమనిస్తునే ఉన్నారని గుర్తు చేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అవడం... ప్రజా సమస్యలు తీర్చడం ఖాయమని తెలిపారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికష్ణ, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు కళ్ళం రాజశేఖర్ రెడ్డి ,కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రతి వారం ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహిస్తామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో వర్కర్స్ గ్రీవెన్స్ నిర్వహించి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మరణించిన కార్మికులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చే ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, అవినీతికి పాల్పడితే భాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్మికుల జీతాలు, ఇతర అలవెన్స్‌ల కోసం ఎవ్వరికీ నగదు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయొచ్చున్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె.రవీంధ్ర, ఎస్.ఈ. సుందరరా మిరెడ్డి(ఎఫ్ఏసి), ఎంహెచ్ఓ (ఎఫ్ఏసి) మధుసూధన్, వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి, వారి నుండి అర్జీలు స్వీకరించారు.

యూనియన్ల నాయకులతో మాట్లాడుతున్న కమిషనర్

అంతర్గత డ్రెయిన్లలో పూర్తిస్థాయిలో పూడిక తీయించాలి

గుంటూరు నగరంలో అంతర్గత డ్రైన్లలో పూడికతీత పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలని రేట్ పెయర్స్ అసోసియేషన్ సభ్యులు నగర కమిషనర్‌ని కోరారు. శు

క్రవారం కమిటి సభ్యులు కమిషనర్‌ని చాంబర్‌లో కలిసి డ్రైన్లలో పూడికతీత, త్రాగునీటి సరఫరా, అభివృద్ధి పనుల పై చర్చించారు. ప్రధాన డ్రైన్లలో పూడిక ఈ ఏడాది బాగా తీశారని, కానీ అంతర్గత డ్రైన్లలో పూడిక సక్రమంగా తొలగించలేదని తెలిపారు. త్రాగునీటి సరఫరాలో క్లోరిన్‌ను తగు మోతాదులో కలపాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కీర్తి చేకూరి కమిటి సభ్యులతో మాట్లాడుతూ ఇప్పటికే డ్రైన్ల శుభ్రానికి నాలా క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులోకి వచ్చాయని, త్వరలో అన్ని డ్రైన్లను శుభ్రం చేయటానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. సమావేశంలో ఎస్.ఈ.(ఎఫ్ఏసి) సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ (ఎఫ్ఏసి) మధుసూదన్, కమిటి సభ్యులు పరంధామయ్య, జోగారావు, నారాయణ రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు నాయకులు శుక్రవారం సాయంత్రం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ వి నిర్మలా కుమార్‌కు మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం వద్ద కలిసి సమ్మె నోటీసును అందజేశారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,21 విలీన గ్రామాల కార్మికులకు కార్పొరేషన్, జీతాలు రూ.21000 అమలు చేయాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు,రిస్క్ అలవెన్స్ 6000 ఇవ్వాలని. మున్సిపల్ క్లబ్ డెవలప్ 18,500 జీతం ఇవ్వాలని, తదితర డిమాండ్స్ తో 26వ నుండి సమ్మెలోకి వెళుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, యూనియన్ పట్టణ అధ్యక్షులు పేరం పూర్ణచంద్రరావు, పట్టణ ఉపాధ్యక్షుల యన్నం శివ నాగేశ్వరరావు, కటారి ఆంజనేయులు, ముద్రబోయిన శ్రీనివాసరావు, కార్యదర్శులు కటారి సునీత, గుర్రాల నాంచారమ్మ పచ్చళ్లమెరి, ముద్రబోయిన హనుమంతరావు, పేరం తిరుపతమ్మ, యన్నం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ధూళిపాళ్లలో టిడిపి - వైసిపి ఘర్షణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లలో టిడిపి వైసిపి వర్గీయులు మధ్య ఘర్షణ జరిగింది. ధూళిపాళ్ల లో 142 ఓట్లు ఓటర్ల జాబితా నుండి తొలగించేందుకు కొంతమంది దరఖాస్తు చేశారు. దరఖాస్తులను విచారించేందుకు శుక్రవారం తహశీల్దార్ సురేష్ ఎన్నికల సిబ్బందితో వెళ్ళారు. గ్రామ సచివాలయంలో దరఖాస్తు లు విచారిస్తుండుగా ఇరుపార్టీలకు చెందిన వారు సచివాలయంలో కి వచ్చారు. దరఖాస్తు దారులు తప్ప ఎవరూ ఉండకూడదని మిగిలిన వారు బయటకు వెళ్ళాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో టిడిపి వైసిపి ఘర్షణ వాతావరణం నెలకొంది. విషయం తెలిసిన ఎస్పి, ఆర్డీఓ బిఎల్ఎన్ రాజకుమారి, సత్తెనపల్లి డిఎస్పీ బి ఆదినారయణ రూరల్ సీఐ ప్రేమయ్య ధూళిపాళ్ల చేరుకుని ఇరు గ్రూపులకు సర్దిచెప్పి బయటకు పంపించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144వ సెక్షన్ విధించారు.

విద్యారంగ సంక్షోభంపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలి

పిడిఎస్ఒ, ఎన్‌వైఎస్ ప్రదర్శన, సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు : వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ పిడిఎస్ఒ, ఎన్‌వైఎస్ సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరులో భారీ ర్యాలీ, సదస్సు నిర్వహించాయి. స్థానిక అరండల్‌పేటలోని వైన్ డీలర్ అసోసియేషన్ కళ్యాణమండపం నుండి శంకర్‌విలాస్ సెంటర్, తిరిగి మాల్ వరకూ విద్యార్థులు, యువజనులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో ప్రధాన వక్తగా విచ్చేసిన కేంద్ర రాష్ట్ర మాజీ సలహాదారు వైవిఎస్ మహాదేవ్ మాట్లాడుతూ 'వందల మంది బలిదానాలతో ఏర్పడిన వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను అన్యాయంగా ప్రవేటు వాళ్లకి అమ్మేస్తున్నారని విమర్శించారు. ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను కూడా స్థాపించకుండ ఉన్న సంస్థలను ప్రైవేటీకరించి, నిరుద్యోగాన్ని పెంచుతున్నారన్నారు. ఈ విధానాలపై యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించాలన్నారు. పిడిఎస్ఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ ఎన్ఇపి అమలు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పేద విద్య మరింత దూరం అవుతుందని, సిలబస్‌లో హిందూత్వ భావజాలాన్ని నింపుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రాధమిక పాఠశాలలు మూతపడ్డాయని చెప్పారు. ఎన్‌వైఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె.భాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1.50 లక్షల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను అధ్యక్షత వహించగా, జనసాహితి రాష్ట్ర అధ్యక్షులు కుమార్, ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎస్.కె. జిలానీ, సైకాలజిస్ట్ డాక్టర్ బి.అరుణ, పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర్, ఏపీటీఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

Government of India
Ministry of Home Affairs
Sashastra Seema Bal
Office of the Commandant
73 Bn SSB Sein Thuk,
PO-Shergaon, Dist-West Kameng, Arunachal Pradesh PIN-790003
No. E-I/73 Bn/SSB/PF/CT(GD)/C.P.S.K/2023/ 29191-9 Dated: 10-12-, 2023

To.
UIN-17050047 CT (GD) C.P. Siva Kumar,
S/o Shri Chittipothula Srinu, Village-02-73 Garapadu,
PO-Garapadu, PS-Pedakurapadu, Dist.-Guntur
(Andhra Pradesh)-522402.

SUBJECT: SHOW CAUSE NOTICE UNDER RULE-21.

1. **Whereas,** while posted in 73 Bn SSB Sein Thuk (AP), you were granted 15 days Extraordinary Leave w.e.f. 13.06.2023 to 27.06.2023 and further granted extension of 25 days Extraordinary Leave w.e.f. 28.06.2023 to 22.07.2023 and presently you are overstaying leave w.e.f. 22.07.2023 (AN) without prior permission of the competent authority.
2. **Whereas,** on expiry of the said leave, you failed to rejoin duties in 73 Bn SSB Sein Thuk (A.P) and letters have been issued vide letter No. E-I/73 Bn/SSB/PF/ CT(GD)/C.P.S.K/2023/18202-05 dated 09.08.2023 and No. E-I/73 Bn/SSB/PF/CT(GD)/C.P.S.K/2023/ 19119-22 dated 19.08.2023 at your home/leave address whereas, you were directed to join your duties.
3. **Whereas,** you are overstaying from leave without sufficient cause w.e.f. 22.07.2023 (AN) and despite issuance of re-joining notices you have not reported to 73 Bn SSB Sein Thuk (A.P).
4. **Whereas,** the Court of Inquiry under Section-74 of the SSB Act was conducted to enquire into the aforesaid absence and the said Inquiry declared your said absence as unauthorized.
5. **Whereas,** Apprehension Rolls were issued to concerned Police Authority to apprehend you vide letter No. E-I/73 Bn/SSB/PF/CT(GD)C.P.S.K/2023/ 23291 92 dated 17.10.2023 and No. E-I/73 Bn/SSB/PF/CT(GDYC.P.S.K/2023/26060-61 dated 28.10.2023. You have not reported for duty after the said declaration by the Court of Inquiry and also not surrendered or apprehended by the Police as such you are deemed to be a deserter within the ambit of Section-74 of the said Act vide No. E-/73 Bn/SSB/PF/CT(GD)/C.P. S.K /2023/27123-38 dated 15.112023 and the said offence is punishable under SSB Act 2007.
6. **Whereas,** in the fact and circumstances of the case, the undersigned is that your satistied trial by Force Court for the said offence of desertion under the SSB Act inexpedient and impracticable, and is of the tentative opinion that your further retention in the service is undesirable.
7. **And whereas,** a copy of the Court of Inquiry referred to in para-4 above Containing statements of witnesses, and nature of allegations are annexed hereto as **Annexure-I.**
8. In view of the above, you are hereby called upon to submit in writing your explanation and defence in respect of above allegation(s) within **15 days (Fifteen days)** as to why action to dismiss or remove you tentatively from service for said mis-conduct should not be initiated against you under Rule-21 of the SSB Rules 2009. In case, you fail to file any reply within stipulated period, it shall be presumed that you have nothing to put forth in your defence and action to terminate your services as proposed above within the ambit of SSB Rule-21 shall be initiated against you ex-parte.

Commandant
SHQ SSB Bomdila (Holding Statutory Powers of 73 Bn)

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది
డాక్యుమెంట్ నెం. 1841/1982

గుంటూరుజిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ నివాసి, డోర్ నెం. 16144 రు వాస్తవ్యులు జాలాది దానియేలు గారి కుమారుడు జాలాది కాంతయ్య, వయస్సు 62 సం॥లు, వారి ద్వారా సంజాయిషీ పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా యొక్క క్లయింట్ జాలాది కాంతయ్య ది. 11-12-2023వ తేదీన గుంటూరుజిల్లా, మంగళగిరి మండం, ఆత్మకూరు గ్రామం, డోర్ నెం. 1-144 ఇంటి వద్ద నుంచి జిరాక్స్ తీసుకొను నిమిత్తం ఆత్మకూరు సెంటర్‌లో గల జిరాక్స్ షాపునకు ద్విచక్ర వాహనంపై వచ్చి బండి ఆపి చూడగా నా యొక్క క్లయింట్ బ్యాగ్ పోయినది. సదరు బ్యాగ్‌లో గల పొలము ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది. సదరు డాక్యుమెంట్ నెం. 1841/1982 ది. 05-05-1982, తేదీన శ్రీ ఎస్ఆర్ఓ మంగళగిరి కార్యాలయంలో రిజిష్టర్ కాబడినది. సదరు పొలము ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ కోసం ఎంత వెదికినను దొరకలేదు.

షెడ్యూలు : గుంటూరు డి॥ మంగళగిరి సబ్-డి ఇలాకా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన ఆత్మకూరు గ్రామ డి.నెం. 350/1రు. య.0.91 సెంట్లు మింజుమలే య.0.50 సెంట్లు మెట్ట భూమికి హద్దులు :
తూర్పు : గద్దె శ్రీహరిబాబు గారి భూమి హద్దు
దక్షిణం : నీ తాలూకు అనగా జాలాది కాంతయ్య గారి భూమి హద్దు. పడమర : గద్దె శ్రీహరిబాబు గారి భూమి హద్దు ఉత్తరం: స్వర్ణం వెంకటేశ్వర్లు గారి భూమి హద్దు. ఈ హద్దుల మధ్య య. 0.50 సెంట్లు లేక హె. 0.20 ర్లు శేరీ మెరక బాపతు మాగాణి మాత్రం.
కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియపరచగలరు. అట్లు కాని పక్షంలో ఎవరైనా ఏ విధమైన అన్యాక్రంతము చేసినచో తగు చర్యలకు మీరే బాధ్యులు అగుదురు.
మంగళగిరి.
తేది: 22-12-2023

బుల్లా రమేష్‌బాబు, బి.ఎ., ఎల్ఎల్‌బి.,
బుల్లా చందు, బి.టెక్, బి.ఎల్.,
అడ్వకేట్, నోటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,
డోర్ నెం.5-517, రాజీవ్‌సెంటర్, మంగళగిరి.
గుంటూరుజిల్లా.
సెల్ : **93940 76578**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, SANGAREDDY DISTRICT AT: SANGA REDDY
O.S.NO. 65 OF 2023

Between: -
Seri Sudhakar Reddy and others ...Plaintiffs
And
Smt. Seri Laxmamma and others ...Defendants

To,
D-13. Dr. Bandarupalli Hanumantha Rao S/o: Venkata Subbaiah, aged about: 73 Years, Occ: Doctor, R/o: H.No.12-206, Chirala Road, Chilakaluripet, Guntur District, Andhra Pradesh 522616.
D-16. Seshu Madhava Alla S/o: Appa Rao Alla, aged about: 55 Years, Occ: Service, R/o: D.No.2-7, Nagulapadu Post, Pedanandipadu Mandal, Guntur District, Andhra Pradesh - 522235.

Take notice that, the above named Plaintiffs filed the above suit for partition and Separate possession against you and others, and suit is stands posted to 29-01-2024 for your appearance.

Therefore you are hereby informed to be present on 29-01-2024 at 10-30 a.m., before the above said Court either in person or through an Advocate, failing which the matter will be decided against you as per the Law.

(BY ORDER OF THE COURT)
M. NARSINGH RAO
Date: 23-12-2023 Advocate
Cell No. 9440017511

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 53/2019

Between:-
పెదవల్లి ఆంజనేయులు ......వాది
మరియు
తియ్యగూర చైతన్య వగైరాలు ...... ప్రతివాదులు

To
D4 తాటిపర్తి నవీన్ కుమార్‌రెడ్డి
S/o లేటు అర్జున్ రెడ్డి డోర్ నెం.22-119,
రాచమల్లు కన్నయ్య స్ట్రీట్. చౌత్రా సెంటర్,
చిలకలూరి పేట, పల్నాడు జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 05-01-2024న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలుగారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనిఎడల మీ పరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేదీ : 05-01-2024

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

3వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హోదాలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె శుక్రవారం 3వ రోజుకు చేరుకుంది. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సమ్మె శిబిరాన్ని శుక్రవారం పలు ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చి సమస్యలను పరిష్కరించే వరకూ పట్టుదలతో సమ్మెను కొనసాగించాలన్నారు. 2008 నుండి వివిధ కేటగిరీలో కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరిని రెగ్యులర్ చేస్తామని హామీనిచ్చిన జగన్ గెలిచాక మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనాల కోసం పలుమార్లు వినతులిచ్చినా స్పందించకపోగా ఇతర శాఖల ఉద్యోగులకు అమలు చేసిన 23 శాతం పీఆర్సీని కూడా ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో పనిచేసే ఉద్యోగులకు మినిమం ఆఫ్ టైమ్ వర్తింపజేసిన ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులకు అమలు చేయకుండా మోసం చేశారన్నారు. మరోవైపు వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉద్యోగులు డిఇఒ కార్యాలయంలో డిఇఒ కెశామ్యూల్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘీభావం తెలిపిన వారిలో యుటిఎఫ్ క్రోసూరు మండల అధ్యక్షులు లూకా, ఎస్‌టియు నాయకులు సిహెచ్ వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ ఎస్ఎం సుభాని ఉన్నారు. ఉద్యోగులు పి.రామకృష్ణ, పి.సాంబశివరావు, వై.సుబ్బాయమ్మ, ఎస్.అంజమ్మ, కల్యాణి, జి.రామారావు, వై.లక్ష్మి, బాష, అబ్దుల్ సత్తార్, అంజిరెడ్డి, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమావేశం లో మాట్లాడుతున్న ఎంపిపి జైబూన్ బీ

ఆడుదాం ఆంధ్రలో అందరూ పాల్గొనండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆడుదాం ఆంధ్రపై సన్నాహక సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన ఎంపిపి యలవర్తిపాటి షేక్ జైబున్‌బీ మాట్లా డుతూ తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ క్రీడల్లో అందరూ ఉత్సా హంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎంపిడిఒ జీవీ సత్యనా రాయణ మాట్లాడుతూ సచివాలయం, మండలం, నియోజ కవర్గం, జిల్లా రాష్ట్రస్థాయిల్లో పోటీలు ఉంటాయని, రూ.12 కోట్ల బహుమతులు ఉంటాయని, ఐదు అంశాల్లో పోటీలకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో క్రీడాకారులు నమోదు చేసుకున్నారని తెలిపారు. క్రీడల నిర్వహణకు మైదానాలను సిద్ధం చేసినట్లు పీడీ శ్రీరామరెడ్డి తెలిపారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి సుధాకర్, ఎంఇఒ శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు రాస్తారోకో

తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరింది. పలుచోట్ల రాస్తారోకోలు చేపట్టాగా వీరికి పలువురు సంఘీభావం తెలిపారు. మరికొన్నిచోట్ల ప్రదర్శనలు, మానవహారాలు చేపట్టారు. తమ సమస్యలను

వినుకొండ

మాచర్ల

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక సురేష్ మహల్‌రోడ్‌లోని సమ్మె శిబిరాన్ని శివశక్తి లీలా ఫౌండేషన్ అధ్యక్షులు, టిడిపి నాయకులు జి.లీలావతి సందర్శించి మద్దతుగా మాట్లాడారు. చిన్నారులకు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం దుర్మార్గమన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కస్తామని చెప్పారు. మద్దతు తెలిపిన వారిలో టిడిపి నాయకులు ఆయాబుఖాన్, పివి సురేష్‌బాబు, పి.కృష్ణ, రైతు సంఘం నాయకులు సత్యనారాయణ, సిపిఎం నాయకులు పి.ఆశీర్వాదం, విశ్రాంత ఉపాధ్యయులు జి.నాగేంద్ర ఉన్నారు. ఇదిలా ఉండగా సమ్మెలో భాగంగా అంగన్వాడీలు స్థానిక శివయ్య స్తూపం సెంటర్‌లో అరగంట పాటు రాస్తారోకో చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, ఎఐటియుసి ఏరియా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి యు.రాము, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎ.ఆంజనేయులు, అంగనవాడి యూనియన్ నాయకులు ఏం.శారమ్మ పి.ఉమాశంకరి, నాగజ్యోతి, జి.పద్మ మాట్లాడారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేశారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్, డివిజన్ నాయకులు బి.మహేష్ మద్దతుగా మాట్లా డారు. ఉషారాణి, కోటేశ్వరి, ఇందిరా, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక సమ్మె శిబిరంలో అంగన్వాడీలు మోకాళ్లపై నిలిచి నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు టి.శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టొద్దని కోరుతూ మున్సిపల్ కమిషనర్ బి.వెంకటేశ్వర రావుకు వినతిపత్రం ఇచ్చారు. సమ్మె శిబిరాన్ని ఐద్వా నాయకులు డి.భూలక్ష్మి, సుజాత, సరస్వతి, కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎలమందరెడ్డి, లక్ష్మణ్‌రావు, శ్రీనునాయక్ సందర్శించి సంఘీభావం తెలిపారు. సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు, అంగన్వాడీ నాయకులు బి.శాంతమణి, ఎస్‌కె హజ్ర, బుజ్జి, సుజాత, శైలజ, శివరంజని, కవిత, ఊర్మిళ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- క్రోసూరు

స్థానిక అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేపట్టారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడారు. వైసిపి తన సొంతమీడియా, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. పత్రిక ప్రతులను దహనం చేశారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక పండరిపురంలోని సిఐటియు కార్యాలయం నుండి ఎన్ఆర్‌టి సెంటర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకూ భారీ ప్రదర్శన చేశారు. నరసరావుపేట రోడ్డులో బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. కెవిపిఎస్ నాయకులు ఎం.విల్సన్, జెవివి నాయకులు టి.ప్రతాప్‌రెడ్డి, పట్టణ రిక్షా సంఘం నాయకులు బి.కోటానాయక్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు ఎస్.లూథర్, భవన నిర్మాణ రంగం నాయకులు ఎస్.బాబు మద్దతు తెలిపారు. అంగన్వాడీ యూనియన్ సెక్టార్ అధ్యక్షులు జి.సావిత్రి, నాయకులు ఎస్.వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

అంబేద్కర్ విగ్రహం వద్ద గంటపాటు రాస్తారోకో చేశారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు, ఎఐటియుసి నాయకులు ఎం.శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం ప్రదర్శనగా సమ్మె శిబిరానికి వెళ్లి చెవిలో పూలతో నిరసన తెలిపారు.

క్రోసూరు

కారంపూడి

ప్రజాశక్తి - కారంపూడి

స్థానిక చెక్ పోస్ట్ సెంటర్‌లో సమ్మె శిబిరం కొనసాగింది.

ప్రజాశక్తి - పెదకూరపాడు

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం కచేరి సెంటర్ వరకు ప్రదర్శన చేసి మానవహారంగా ఏర్పడ్డారు. బస్టాండ్‌లో ఉడ్చి నిరసన తెలిపారు.

పెదకూరపాడు

చిలకలూరిపేట

అమరావతి

పిడుగురాళ్ల

భూమిని ఆక్రమించారని ఎస్టీల ఫిర్యాదు

ప్రజాశక్తి - కారంపూడి : తమ పొలాలను కొందరు ఆక్రమించారని మండల కేంద్రమైన కారంపూడికి చెందిన ఎస్టీలు తహశీల్దార్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఏళ్ల తరబడి తమ పూర్వీకుల ఆధీనంలో వున్న 12 ఎకరాలను వేరొకరు రెవెన్యూ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రికార్డులు తారుమారు చేయించారని చెప్పారు. ఇటీవల జరిగిన భూమి రీసర్వేలో ఈ అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. 2005లో భూ పంపిణీ కార్యక్రమం కింద ఆ భూములకు భూహక్కు పత్రాలు తమకు మంజూరు చేశారని, అప్పటి నుండి రెవెన్యూ రికార్డులలో తమ పేర్లే ఉన్నా ఇటీవల తారుమారు చేశారని వివరించారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేసి న్యాయం చేస్తామని తహశీల్దార్ హామీనిచ్చారు.

ఎస్ఐగా ఎంపికైనా కారంపూడి యువకుడు

ప్రజాశక్తి - కారంపూడి : మండల కేంద్రమైన కారంపూడిలోని ఎస్సీ కాలనీకి చెందిన వంగవరపు ప్రదీప్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యారు. బీటెక్ పూర్తి చేసిన ప్రదీప్ 2019 నోటిఫికేషన్‌లో ఫైర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించారు. అనంతరం కాకినాడలోని శ్యామ్ ఇన్స్టిట్యూట్ నందు ఎస్సై శిక్షణ పొందారు. తాజాగా ఎస్సై రాత పరీక్షలో జోన్ 3 పరిధిలో 224 మార్కులు సాధించి సివిల్ ఎస్సైగా ఎంపికయ్యారు. ప్రదీప్ తండ్రి శ్యాంప్రసాద్ ఫెర్టిలైజర్ షాపు నిర్వహిస్తుండగా, తల్లి ప్రభావతి డిఆర్‌డిఎ వెలుగు ప్రాజెక్టులు సీసీగా పనిచేస్తున్నారు. ప్రదీప్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు రాస్తారోకో

కనీస వేతనం 26 వేలు, రిరైట్‌మెంట్‌బెనిఫిట్స్, పెన్షన్ మొదలైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె శుక్రవారానికి 11వ రోజుకు చేరింది.

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి మండలం కేంద్రం నులకపేట తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. దీంతో ట్రాఫిక్ భారీగా స్తంభించడంతో తాడేపల్లి సిఐ మల్లికార్జునరావు, ఎస్ఐలు తమ సిబ్బందితో రాస్తారోకో ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు అంగన్‌వాడీలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మంగళగిరి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు వేముల దుర్గారావు, సిఐటియు నాయకులు ఎ.శౌరిబర్తులం, నాయకులు సరళ, తబితా, కిరణ్మయ్, మాణిక్యం, శ్రీదేవి, భవాని, సుజాత, లక్ష్మి, శోభా, వరలక్ష్మి, ఫాతిమా, మాధురి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలులో తహశీల్దార్ కార్యాలయం నుండి కచేరి సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం రాస్తారోకో చేశారు. .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానన్న మాటను నిలబెట్టుకోవాలని కోరారు. సమ్మె విరమించాలని చెప్పే మంత్రి సమ్మెకు గల కారణాల్లో ఒక్క డిమాండ్ అయినా పరిష్కరించారని ప్రశ్నించారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపని అధికార పార్టీ నాయకులు, మంత్రులు అంగన్వాడీల పై దుష్ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ హనుమంతరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు అనురాధ, గౌరవాధ్యక్షులు శేష కుమారి, నాయకుల సుమలత, మేరీ రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

తాడికొండలో రాస్తారోకో నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ వద్ద సమ్మె శిబిరాన్ని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, బిజెపి నాయకులు మద్దతు తెలిపి ప్రసంగించారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరు సమ్మె శిబిరంలో వంటావార్పు, సెమీ క్రిస్టమస్ నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు రాజధాని డివిజన్ కమిటి కార్యదర్శి ఎం భాగ్యరాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కరిమున్, పి రజిని, వరలక్ష్మి, అన్నామని పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వట్టిచెరుకూరు

వట్టిచెరుకూరు సమ్మె శిబిరంలో వంటా-వార్పు చేసి నిరసన తెలిపారు. కార్యక్రమానికి ప్రత్తిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ఏ పద్మ, నాయకులు నవరత్నమని, ధనలక్ష్మి, అనురాధ, శిరీషా, విజయ తదితరులు పాల్గొన్నారు

తెనాలిలో రాస్తారోకో

తాడేపల్లిలో

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాలలో అంగన్వాడీలు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ ఇన్చార్జి గంజి చిరంజీవి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పి జయ నాగమణి సరస్వతి అంజన మీనా సునీత వెంకటేశ్వరమ్మ లక్ష్మి సిఐటియు మండల ఉపాధ్యక్షులు జెట్టి బాలరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి వివిఎస్ఆర్ కళాశాల చౌరాస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. అంగన్వాడీ సంఘ నాయకులు ఎవిఎన్ కుమారి, అనూరాధ, అంజనికుమారి మాట్లాడారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రోడ్డు మీద బైటాయించి రాస్తా రోకో చేయాల్సి వచ్చిందని వాపోయారు. కార్య క్రమంలో సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ వలి, ఎస్ సుబ్రమణ్యం, పి పావని, టి ఎలెజబెత్ రాణి, ఎస్ రమాదేవి, జె రంగ పుష్ప జి చంద్రకళ, ఆర్ హైమావతి వరలక్ష్మి పాల్గున్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

మండల కేంద్రమైన కొల్లిపర మెయిన్ రోడ్డులో రాస్తారోకో నిర్వహించి తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నిర్మల జ్యోతి, సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, విశ్రాంతి కుమారి, సంతోష్ కుమారి, దీప్తి శ్రీలక్ష్మి, మాధవి పాల్గొన్నారు

ప్రజాశక్తి-మంగళగిరి

11వ రోజు మంగళగిరిలో అంగన్వాడీలు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చంగయ్య మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం వెంకటేశ్వరావు, జి దుర్గారావు, అంగన్వాడి యూనియన్ నాయకులు హేమలత, జయశ్రీ, రుక్మిణి పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా రాస్తారోకో చేశారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

పెదకాకాని సెంటర్‌లో అంగన్వాడీలు రాస్తారోకోచేశారు. ఆందోళనలో సిఐటియు జిల్లా కార్యదర్శి

దుగ్గిరాలలో

ఎన్ శివాజి ప్రసంగించారు. దీక్షలకు ఎఐటియుసి నాయకులు పుప్పాల సత్యన్నారాయణ, టిడిపి నాయకులు వటివేటి మురళీకృష్ణ తదితరులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

పెదనందిపాడు నాలుగు రహదారుల కూడలిలో అంగన్వాడీలు రాస్తారోకో చేసి పలు ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను నిలిపివేశారు. పెదనందిపాడు, కాకుమాను అంగన్వాడీల శిబిరాన్ని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసరావు సందర్శించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పెదనందిపాడు కాకుమాను మండలాల అంగన్వాడి హెల్పర్స్ సంఘఅధ్యక్ష కార్యదర్శులు శివ పార్వతి .శ్రీదేవి. శశికళ .వాసవి. సిఐటియు జిల్లా నాయకులు కందులు శ్రీనివాసరావు పలు గ్రామాల నుంచి విచ్చేసిన అంగనవాడి సంఘ సభ్యులు పాల్గొన్నారు..

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్దనుండి ఆంధ్ర బ్యాంక్ వరకు ప్రదర్శనగా వెళ్లి రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి మండల కార్యదర్శి పి రజిని, నందిని సామ్రాజ్యం, రమాదేవి విజయలక్ష్మి మరియు సిఐటియు మండల కార్యదర్శి మస్తాన్వలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల కేంద్రంలో అంగన్వాడి సమ్మె 11వ రోజున సమ్మె శిబిరంలో సెమీ క్రిస్టమస్ నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నగరాజకుమారి, కుసుమ, సుభాషిని, కరిమూన్, వనజా వీరికి మద్దతుగా ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

చేబ్రోలులో

కొల్లిపరలో

మంగళగిరిలో వంటావార్పు

పెదకాకానిలో

పెదనందిపాడులో

పొన్నూరులో

తాడికొండలో

తుళ్లూరులో వంటావార్పు

వట్టిచెరుకూరులో

గ్లోబల్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్

ప్రజాశక్తి-గుంటూరు

క్రీస్తు జననం సర్వజనానికి పర్వదినం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రవణ్‌బాబు అన్నారు. కొత్తపేటలోని కింగ్డమ్ గాస్పల్ చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు డిఎంఅండ్‌హెచ్ఒ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బిషప్ కొలగాని శ్యామ్‌సన్ రాబర్ట్, రెవరెండ్ కె.రాజకుమారి ప్రత్యేక ప్రార్థనలు చేసి బైబిల్ సందేశాలను, ఏసు కీర్తనలను వినిపించారు. ఈ సందర్భంగా గ్లోబల్ డయాగ్నస్టిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట లక్ష్మణ్ క్రిస్మస్ కేకు ఏర్పాటు చేయగా పాస్టర్లు, ముఖ్యఅతిథి కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్, గుంటూరు జిల్లా ల్యాబ్ అండ్ ఎక్రే ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆనం సంజీవరెడ్డి, రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, ఏపీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మేడిద బాబురావు తదితరులు పాల్గొన్నారు.

చలపతితో ఆర్‌విజె ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు

దేశ, విదేశాల్లో ఫార్మసీ విద్యార్థులకు మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని నాసిక్ ఆర్‌విజె ఫార్మా కన్సల్టెన్సీ చైర్మన్ రవి విశ్వనాధన్ అన్నారు. శుక్రవారం లాంలోని చలపతి పార్మసీ కాలేజిలో ఫార్మా, తయారీ పరిశ్రమలలో అవకాశాలు, సవాళ్లు అనే అంశంపై జరిగిన సదస్సు నిర్వహించారు. సదస్సు అనంతరం ఆర్‌విజె ఫార్మా కన్సల్టెన్సీ, చలపతి ఫార్మసీ కాలేజితో పరస్పర ఒప్పందం కుదుర్చుకున్నట్లు

విశ్వనాధన్‌ను సన్మానిస్తున్న వైవి ఆంజనేయులు, ప్రిన్సిపల్

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. సదస్సు అనంతరం విశ్వనాధన్‌ను చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రామారావు ఘనంగా సత్కరించారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్టీసిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గుంటూరు బస్టాండ్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యం.హరిప్రసాద్ మాట్లాడుతూ విలీన అనంతరం ఆర్టీసిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు మార్లు ఆందోళన చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కోవిడ్, పనిఒత్తితో చనిపోయిన వారు, అనారోగ్యంతో ఉద్యోగ విరమణ చేసిన వారికి గ్రాట్యుటీ, లీవు డబ్బులు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వాలని కోరారు. 2017 నాటి వేతన సవరణ బకాయిలు, ఎస్‌బిటి స్కీమ్‌లో పొదుపు డబ్బులు, లీవు ఎన్‌క్యాష్‌మెంట్ నేటికీ ఇవ్వలేదని తెలిపారు. 2014 తర్వాత కొత్త నియామకాలు లేకపోవటం వల్ల సిబ్బందిపై పనిఒత్తిడి పెరిగిందన్నారు.ఆర్టీసిలో పాత వైద్య విధానం కొనసాగించాలని, సిబ్బందిపై వేధింపులు అరికట్టాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు యంవియస్ రామకృష్ణ, వెంకటరెడ్డి, సాంబశివరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తున్న నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న పి. ప్రేమ్‌కుమార్

30న మహా ధర్నా.. సన్నాహక సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మున్సిపల్ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కార సాధనకై యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 30న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయులతో జయప్రదం మహా ధర్నా జయప్రదంకై సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ ఉపాధ్యాయుల జిల్లా సదస్సుకు మున్సిపల్ సబ్ కమిటీ కో కన్వీనర్ కె.తిరుపతిస్వామి అధ్యక్షత వహించారు. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టక పోవడం అన్యాయమన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాలు వెంటనే తెరిచి మున్సిపల్ పాఠశాలలోని ఉపాధ్యాయుల పోస్టులు అప్గ్రేట్ చేయాలన్నారు. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిబ్బందిని నియమించకుండా పాఠ్యాంశాలను ఎలా పూర్తి చేయాలని ప్రశ్నించారు. విద్యాశాఖ అధికారులతో జరిగిన చర్చల ద్వారా లభించిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యదర్శి టి వెంకటేశ్వర్లు, నరసరావుపేట మున్సిపల్ శాఖ బాధ్యులు కె. వెంకటేశ్వర్లు, ఓ కోటేశ్వరరావు, జి ఆంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ కె.అరుణ ,షేక్. మల్లికా బేగం, కార్మెల్ మేరీ ,అకిబ్, సాంబయ్య, కె. ఉషాసౌరీరాణి పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజమ్ జయంతి

ప్రజాశక్తి - మాచర్ల

ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజమ్ జయంతి సందర్భంగా మాచర్ల ఎస్ కే బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాలలో జాతీయ శాస్త్ర దినోత్సవం నిర్వహించారు శ్రీనివాస రామానుజమ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భగా ఎస్ కే బి ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ కుమారి , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాసరావు, మ్యాథమెటిక్స్ లెక్చరర్లు డాక్టర్ రామభద్ర మూర్తి, డాక్టర్ గోపికృష్ణ, జనవిజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు కేలం ఆదినారాయణ మాట్లాడారు. జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి ఎస్ కే ప్రసాద్, లెక్చరర్ వేముల సత్యనారాయణ శ్రీనివాస రామా నుజమ్ సిద్ధాంతాల గురించి వివరించారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల పట్టణంలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ అక్కినేని అనిల్, సత్య సాయి సేవ సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, పట్టణంలోని ప్రముఖ వ్యాపారస్తులు కె.నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు వై రమాదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి సుగాలీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వక్తృత్వము, పోటీలు నిర్వహించారు.పది టీములతో క్విజ్ కార్యక్రమము, 25 టీములతొ గణిత రంగోలి నిర్వహించి, గెలుపొందిన 150 విద్యార్థులకు, పోటీల్లో పాల్గొన్నవారికి బహుమతులను అందజేశారు.

నరసరావుపేటలో ర్యాలీని ప్రారంభించిన జెసి శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే శీనివాసరెడ్డి, చల్లగుండ్ల హైస్కూల్‌లో వాలీబాల్ ఆడుతున్న జెసి, అమరావతిలో ఆడుదాం ఆంధ్ర ప్రీ లాంచింగ్ కార్యక్రమం

'ఆడుదాం ఆంధ్రా'.. వినూత్నరీతిలో ప్రచారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 26 నుండి 47 రోజులపాటు జరగనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం నుండి ఎస్ఎంఎన్ కాలేజ్ వరకు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. వినూత్న తరహా క్రీడా సంబరాలతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ 5 క్రీడా పోటీలలో సచివాలయాల పరిధిలో, మండల పరిధిలో, నియోజకవర్గ పరిధిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రీడలను నిర్వహించేందుకు పంచాయతీరాజ్ శాఖ, మున్సిపాలిటీలు, విద్యాశాఖ, స్పోర్ట్స్ అథారిటీస్ నాలుగు శాఖలను కలిపి సమన్వయం పరిచినట్లు చెప్పారు. ఆడుదాం ఆంధ్రాలో కల్చరల్ ప్రోగ్రామ్స్, మార్షల్ ఆర్ట్స్, స్పోర్ట్స్, కోలాటం, పిరమిడ్స్ వంటి వినూత్న తరహాలో మధ్య మధ్యలో జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ క్రీడాకారులతో, అనేక ప్రదర్శనలను చేయించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుఊ రాష్ట్రస్థాయిలో ఈ పోటీలకు మంచి ప్రచారం లభిస్తుందని, మేలైన క్రీడాకారులను తయారు చేయడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశమని అన్నారు.

ప్రజాశక్తి-నకరికల్లు

మండలంలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా సన్నాహక ఏర్పాట్లను పల్నాడు జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నకరికల్లు ,చల్లగుండ్ల గ్రామాల్లోని ఆట స్థలాన్ని పరిశీలించారు. అక్కడ కొద్దిసేపు వాలీబాల్ గేమ్ లో విద్యార్థులతో కలిసి ఆడారు. క్రీడా కారులతో ఆడి కొద్దిసేపు వారిలో క్రీడా స్ఫూర్తిని నింపారు. మండల ప్రత్యేక అధికారి బాలు నాయక్ తోను, స్థానిక అధి కారులతోను, స్థానిక క్రీడాకారుల తోనూ మాట్లాడారు. క్రీడా ఏర్పాట్లు ఎలా ఉన్నా యో నని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చల్లగుండ్ల గ్రామం లోని అంగన్వాడీ సెంటర్లో వైఎస్ఆర్ కిట్లు పం పిణీ చేశారు.

ప్రజాశక్తి-అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలో ఆడదాం ఆంధ్ర ప్రీ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షులు, అమరావతి ఎంపిపి మేకల హనుమంతరావు పాల్గొన్నారు. అమరావతి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి అమరావతి చౌరస్తా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భగా హనుమంతరావు మాట్లాడుతూ ఆటల పోటీలలో ఎక్కువ మంది పాల్గొనేలా ప్రభుత్వ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. అమరావతి మండలానికి ఎక్కువ పతకాలు వచ్చేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో అమరావతి మండల స్పెషల్ ఆఫీసర్ సూర్య ప్రకాష్ రెడ్డి, ఈ వో పి ఆర్ డి గంగాధర శ్రీనివాస్, అమరావతి సర్పంచ్ పాలపర్తి రాజేశ్వరి, ఎంఈఓలు మేడ శ్రీనివాసరావు, శివ బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పెదకూరపాడు

పెదకూరపాడు, గారపాడు , తాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, చైతన్య పబ్లిక్ స్కూల్ క్రీడా మైదానాన్ని మండల ప్రత్యేక అధికారి ధనలక్ష్మి పరిశీలించారు. ఆయా పాఠశాల ఆట స్థలాలను ఆటల పోటీలు జరగడానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పెదకూరపాడులో ఆడుదాం ఆంధ్ర క్రీడ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహారావు, మండల విద్యాశాఖాధికారి ఎ.సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకట రమణ, మండల,నియోజకవర్గ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగ రాజు , అరుణ శ్రీ, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

జూలకల్లులో మైదానాన్ని పరిశీలిస్తున్న జెసి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండల పరిధిలోని జూలకల్లు లో ప్లే గ్రౌండ్స్ ను జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారి మురళి, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, స్థానిక మున్సిపల్ కమిషనర్ కలిసి వసతులను పరిశీలించారు. ఫుట్‌బాల్ గ్రౌండ్ ను పరిశీలించి క్రీడా కారులతో కలిసి కొద్దిసేపు ఫుట్ బాల్ ఆడారు. ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి తప్పని సరిగా క్రీడాకారులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్లో శుక్రవారం జాతీయ వినియోగదారుల సమావేశం జరిగింది. పల్నాడు జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ (డీఎస్ఓ) జాతీయ వినియోగదారుల సమావేశం వారు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో తొలత డ్రగ్ కంట్రోలర్, ఆహార తనిఖీ కేంద్రం నిర్వాహకులు, డిజిటల్ లావాదేవీల నిర్వాహకులు హాజరయ్యారు. ప్రజలకు ఉపయోగించే మందులు, తినుబండారాలు, డిజిటల్ గురించి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ఒకవేళ మోసానికి గురైతే సంప్రదించాల్సిన వివరాలను వారు వెల్లడించారు. షాపుల్లో ఉండాల్సిన బోర్డులను ఎలా పెట్టాలో చెప్పారు.దీనిపై విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా జిల్లా పౌర సరఫరాలు శాఖ తరపున పెద్ద ఎత్తున విద్యార్థులకు అవగాహన కల్పించి, పరీక్షలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, మెమొంటోలను అందజేశారు. జెసి మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుంచి దీనిపై అవగాహన పెంచు కోవాలని సదుద్దేశంతో, తరగతి గదుల్లోనే వీటిపై అవ గాహన పెంచుతున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో డీఎస్ఓ పద్మశ్రీ, విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నాదెండ్ల

జాతీయ వినియోగదారుల వారోత్సవాలు పురస్కరించుకొని గత నెల రోజులుగా అన్ని జిల్లా పరిషత్ హై స్కూల్స్ పౌరసరపాల శాఖ ఆధ్వర్యంలో

విద్యార్థులకు మొమెంటో,ప్రశంసా పత్రం ఇస్తున్న జెసి

వినియోగదారుల చట్టం గురించి అవగాహన కార్యక్రమాలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సాతులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన పి.పూర్ణమనోహర్ విద్యార్థి వినియోగాలు చట్టం గురించి నిర్వహించిన వివిధ పరీక్షల్లో ప్రతిభ చూపాడు. శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో విద్యార్థికి జిల్లా జాయింట్ కలెక్టర్ బహుమతి ప్రదానం చేశారు.

గ్రామ సచివాలయానికి ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి-నకరికల్లు

మండలంలోని చల్లగుండ్ల గ్రామ సచివాలయానికి రూ.25 వేల విలువ చేసే ఇన్వర్టర్‌ను గ్రామానికి చెం దిన పల్లా నరేష్ శుక్రవారం బహూకరించినట్లు పంచాయతీ కార్యదర్శి కొమ్మవరపు అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండడానికి పల్లా నరేష్, అతని గురువైన దుగ్గెంపూడి వెంకటరెడ్డి, వంగా కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం దీనిని బహూకరించినట్లు చెప్పారు. ఇన్వర్టర్‌ను నకరికల్లు పిఎసిఎస్ చైర్మన్ మేడికొండ మస్తాన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ ను సన్మానించారు. ఎంపిడిఒ బి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రొంపిచర్ల పీఎస్‌లో డిఎస్పీ తనిఖీ

ప్రజాశక్తి-రొంపిచర్ల

పోలీసులు తమ కర్తవ్యమును సక్రమంగా నిర్వహించాలని నరసరావుపేట డియస్పీ డి.వి.మహేష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నరసరావుపేట డియస్పీ డి.వి.మహేష్ ఆకస్మికముగా తనిఖీ చేశారు. స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. స్టేషన్ లో పెండింగ్ లో కేసులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్ట్యా సమస్యాత్మక గ్రామాల్లో గొడవలు జరగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో నరసరావుపేట రూరల్ సిఐ కృష్ణయ్య, ఎస్ ఐ కె.పి.రవీంద్ర పాల్గొన్నారు.

కందుల సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండలంలోని జూలకల్లు గ్రామ రైతు భరోసా కేంద్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం కందుల సేకరణ పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టం శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే పిన్నెల్లి

ప్రజాశక్తి - మాచర్ల

పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ వేముల నాగయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని శేకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉచిత ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు. సమావేశంలో తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ, చేబ్రోలు మండల అధ్యక్షులు కె.సాహితి కిరణ్, ప్రధానోపాధ్యాయులు కె.సత్యనారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక మునిసిపల్ వివర్స్ కాలనీ హైస్కూల్లో ట్యాబుల్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు, యు.ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుగ్గిరాల

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో 163 మంది ఎనిమిదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా ఎనిమిదో తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు 541 మంది ఉండగా ఇప్పటికీ 270 ట్యాబ్లు వచ్చాయని మిగతావి త్వరలో రానున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లోని విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 240 మంది 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్‌లు పంఒణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, మండల విద్యాశాఖాధికారిణి శాంత కుమారి, మాజీ ఎంపిపి దొంతిరెడ్డి వేమారెడ్డి , విద్యాకమిటీ ఛైర్‌పర్సన్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' పై సమీక్ష

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి సమీక్షా సమావేశము శుక్రవారం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ క్రీడా ప్రాంగణాల ఇంచార్జ్ ఈ సమావేశం నిర్వహించారు. సిబ్బంది తమకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, క్రీడల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రణాళిక ప్రకారము క్రీడలను నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమీషనర్ శివారెడ్డి, సెక్రటరీ శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పురపాలక సంఘ ఉద్యోగుల గ్రీవెన్స్ డే

ప్రజాశక్తి-తెనాలి

పురపాలక సంఘ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కమిషనర్ ఎం జస్వంతరావు అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో స్పెషల్ గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు సారథ్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు.

సిపిఎం, ప్రజా సంఘాలనేతలపై అక్రమ కేసులు కొట్టివేత

ప్రజాశక్తి-మంగళగిరి

2015వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం, తాడేపల్లి పోలీసులు ఉండవల్లి సెంటర్లో రైతుల సమస్యలపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఎం , ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసు ను మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామకృష్ణ శుక్రవారం కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. సిపిఎం , ప్రజా సంఘాలకుచెందిన పదిమంది నేతలపై తాడేపల్లి పోలీసులు ఐపిసి 341 ,108 సెక్షన్ల క్రింద అక్రమ కేసును బనాయించారు. 2015 సంవత్సరం నుండి సిపిఎం నేతలు, ప్రజా సంఘాల నాయకులు మంగళగిరి కోర్టుకు 60 వాయిదాలకు హాజరయ్యారు. సిపిఎం నేతలపై పెట్టిన కేసు లో ప్రాసిక్యూషన్ వారు నేరాన్ని రుజువు చేయలేకపోవడంతో జడ్జి కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు.ఈ కేసులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, రాజధాని డివిజన్ సిపిఎం కార్యదర్శి ఎం.రవి, సిపిఎం తాడేపల్లి మండల రూరల్ కార్యదర్శి డి.వెంకటరెడ్డి, సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు ఎస్.కెఎ్రఫీరు, గంగిరెడ్డి ఆంజనేయులు, దర్శనపు విజయ్, లంకా ఎల్లమంద చారి, రాజేంద్రప్రసాద్, ఎస్.కె రఫీ లపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు

చేశారు.సిపిఎం, ప్రజాసంఘాల నేతల తరఫున ప్రముఖ న్యాయవాది కోక .వెంకటప్రసాద్ వాదించారు. ఈ కేసులో న్యాయ సహాయం అందించిన న్యాయవాది కోకా వెంకటప్రసాద్ కు సిపిఎం ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబురావు మాట్లాడుతూ ఉద్యమకారులపై గత ప్రభుత్వం పెట్టిన కేసులన్నీ ఎత్తివేస్తామని చెప్పిన జగన్ ప్రభుత్వం, అంతకన్నా ఎక్కువగా ఉద్యమకారులపై కేసులు పెడుతూ, ప్రజా ఉద్యమాలను అణచి వేస్తుండటం దారుణమని అన్నారు.పాలకులకు ప్రజా ఉద్యమాలను అణిచివేయడం పరిపాటిగా మారిందని, ఉద్యమకారులను కోర్టుల చుట్టూ తిప్పుతూ వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చెప్పినట్లుగా ఉద్యమకారులపై పెట్టిన కేసులు అన్నిటిని ఎత్తివేయాలని,ప్రజా ఉద్యమాలపై తీవ్ర నిర్బంధాన్ని ఆపివేయాలని కోరారు.

పంట నష్టపరిహారంపై వినతి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మిచాంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని శుక్రవారం పెదరావూరు, అంగలకుదురు సచివాలయాల్లో రైతులు వినతిపత్రం సమర్పించారు. తెనాలి ప్రాంతంలో పంటకాల్వలు, మురుగు కాల్వలు, తూటాకు గుర్రపుడెక్కలతో పూడుకుపోవడంతో పంటనష్టం వాటిల్లిందని తెలిపారు. రాబోయే వేసవిలోనైనా పూడిక తీతలు చేపట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.శివసాంబిరెడ్డి, కె.సత్యనారాయణ, వి.ఆదినారాయణ, కె.నవీన్ కుమార్, కె.రామస్వామి,ఎం.సాంబశివరావు, షేక్ సిదయ, ఎం.ప్రభాకర్, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చట్ట సభల్లో రజకులకు ప్రాధాన్యత కల్పించాలి

ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

చట్టసభల్లో రజకులకు ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్సీ, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దువ్వారపు రామారావు తెలిపారు. శుక్రవారం చినకాకాని రాజ్ కమల్ రోడ్డులోని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు గెస్ట్ హౌస్ వద్ద విస్తృత సమావేశం నిర్వహిచారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రామారావు మాట్లాడుతూ రజక సామాజిక వర్గాన్ని ఎస్సీ కేటాగిరిలోకి మార్చాలనే డిమాండ్ కు టిడిపి మద్దతు ఉందన్నారు. జగన్ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయంతో పాటు వారిపై దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.75 కోట్లు నిర్వీర్యం చేసి పక్క దారి పట్టించారని విమర్శించారు.జనాభా

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

ప్రాతిపదికన మూడు ప్రాంతాల్లో మూడు ఎమ్మెల్యే స్థానాలను రజకులకు కేటాయించాలని డిమాండ్ చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజకీయాలలో రక్షణ చట్టం తీసుకురావలని, రజకులను ఎస్సీ కేటగిరిలోకి తీసుకురావాలని ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేశారు. సమావేశంలో ఎన్.ఏడుకొండలు, జి.శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ, కె.రామారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

భూ సర్వే ప్రారంభించిన తహశీల్దార్

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలో సమగ్ర భూ సర్వేను తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ ప్రారంభించారు. చేబ్రోలులో సర్వే నిర్వహణలో భాగంగా డ్రోన్ కెమెరాను ఆయన ఎగరవేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ వీరాంజనేయులు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

3 అసెంబ్లీ స్థానాలు బిసిలకు కేటాయించండి

ప్రజాశక్తి-మంగళగిరి

మనదేశంలో రాజకీయ రిజర్వేషన్, చట్టాలలో లోపాలు నేడు వెనకబడిన కులాలకు శాపంగా మారిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.శంకరరావు అన్నారు. శుక్రవారం స్థానిక బీసీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ,ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో తప్పనిసరిగా మూడు అసెంబ్లీ స్థానాలు బీసీలకు కేటాయించాలని, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థులను మాత్రమే పోటీలో ఉంచాలని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపి స్థానాల్లో తాము కోరిన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకొని పక్షంలో బీసీ సంఖ్యాబలం అధికంగా ఉన్నచోట, ఓబీసీల అభ్యర్థులను పోటీలోకి దింపి తమ బలాన్ని తెలియజేసామన్నారు. బిసి అభ్యర్థి పై మరో పార్టీ బిసి అభ్యర్థిని మాత్రమే పోటీ చేయించాలని అనానరు.

నూతన వాలంటీర్లకు నియామక పత్రాలు

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా నియమితులైన 28 వార్డు వాలంటీర్లకు నగరపాలక సంస్థ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ శుక్రవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ వాలంటీర్ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని , విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా అన్ని వేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలు ప్రజలందరికి చేరేలాగా నిజాయితీతో పని చేయాలని చెప్పారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన

ప్రజాశక్తి - తెనాలి

విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక చెంచుపేటలోని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకష్ణ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలన్నారు. సామాన్యులపై భారాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బందిని బయటకు పంపి కార్యాలయానికి తాళం వేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువులోపాలెంలో చీరలు పంపిణి

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని చెరువులో పాలెం లో 100 మంది వృద్ధులు , వితంతువులకు క్రిస్మస్ పండుగ సందర్భముగా నూతన చీరలు పంపిణీ చేసినట్లు కారుమూరి యశోద ఆనందరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జె ఎన్ టి యు ప్రొఫెసర్ డాక్టర్ కారుమూరి రాజశేఖర్. పాల్గొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, శేకూరు పంచాయతి కార్యదర్శి బి.ప్రశాంతి పాల్గొన్నారు.

ఇంటెల్ స్కూల్ లో సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఇంటెల్ హైస్కూల్లో శుక్రవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కె. అశోకరాణి జయకుమార్ మాట్లాడుతూ, ఈ వేడుకలు పిల్లల సమక్షంలో అందరితో కలిసి చేసుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు.

ఎన్నారైలో ఘనంగా సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎన్నారై లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి.వాసిమల్లి బాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణు వర్ధన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భగా లీగల్ అడ్వైజర్ గొట్టిపాటి రామకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రబోధ్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు మాట్లాడారు. స్వీట్లు పంచి అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు .కార్యక్రమం హృదోగ నిపుణులు డాక్టర్ జాన్ సతీష్, డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ వరప్రసాద్,డాక్టర్ విజయ్ కుమార్,నర్సింగ్ సూపరింటెండెంట్ బైజు పాల్గొన్నారు.

వెయ్యి మందికి క్రిస్మస్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తెలుగుదేశం సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధు సూదన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం వడ్డేశ్వరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. పాస్టర్లకు, వెయ్యి మంది కుటుంబ సభ్యులకు క్రిస్మస్ నిత్యావసర కిట్లను టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈపూరి బాబు, టి. జానకిదేవి, ఎ.సుబ్బారావు, జి.రమేష్‌బాబు, కె.శేషు, డి. జ్యోతిబస్, ఎ.భూలక్ష్మి, ఎ. జైసత్య, బి.కృష్ణ వందన పాల్గొన్నారు.

ఎపిపిఎస్‌సి పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు :ఏపీపియస్‌సి గ్రూప్-1, గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలకు నిరుపేద ఓసీ అభ్యర్థులకు కూడా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులకు బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇందులో కవర్ కాని ఓసీ నిరుపేద అభ్యర్థులకు, ఇతర ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అధ్యర్థులకు ప్రత్యేక నిధులు కేటాయించి కూడా గ్రూప్-1, 2 ప్రిలిమినరీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. 50 రోజులపాటు ఈ శిక్షణ ఉంటుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 28వ తేదీలోగా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులు అందచేయాలన్నారు. దరఖాస్తు తో పాటు డిగ్రీ మార్కుల జాబితా, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు జతపర్చాలని, వివరాలకు 0863-2358071 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

మంగళగిరి స్కేటర్‌కు కాంస్య పతకం

ప్రజాశక్తి - మంగళగిరి :చెన్నైలో ఈ నెల 15 నుంచి 20 వరకు జరిగిన జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో మంగళగిరి ఎల్బీనగర్ కు చెందిన మాత్రపు జెస్సీరాజ్ అనే విద్యార్థిని కాంస్య పతకం సాధించింది. అండర్ 11 నుండి 14 సంవత్సరాల బాలికల సోలో రోలర్ స్కేటింగ్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహించిన మాత్రపు జెస్సీరాజ్ కాంస్య పతకం సాధించింది. విద్యార్థిని జెస్సీరాజ్ విజయవాడ ఎన్.ఎస్.ఎం పబ్లిక్ స్కూల్ లో 8వ తరగతి చదువుతుంది. పతకం సాధించిన జెస్సీరాజ్‌ను ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ సెక్రటరీ పీ థామస్, విజేత స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పీవీఎస్బీ సత్యనారాయణ, కోచ్ సింహాద్రి అభినందించారు. జెస్సీరాజ్ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

ఆలిండియా బాక్సింగ్ పోటీలకు ఎస్‌కె ఫర్జానా ఎంపిక

ప్రజాశక్తి-తాడేపల్లి :ఈ నెల 29 నుంచి 31 వరకు చండీఘర్ యూనివర్సిటీలో నిర్వహించనున్న ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌కు తాడేపల్లిలోని భజరంగ్ బాక్సింగ్ అకాడమీ క్రీడాకారిణి ఎస్‌కె ఫర్జానా ఎంపికైనట్లు అకాడమీ కార్యదర్శి, కోచ్ విష్ణుమొలకల సంఘవి తెలిపారు. ఈ నెల 11వ తేదీ ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో బంగారు పతకం సాధించడం ద్వారా ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన ఫర్జానాను అకాడమీ కార్యదర్శి విష్ణుమొలకల సంఘవి, ఫౌండర్ విష్ణుమొలకల దుర్గాప్రసాద్, అకాడమీ కార్యవర్గ సభ్యులు అభినందించి జాతీయ స్థాయి పోటీల్లో సైతం రాణించి రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేయాలన్నారు.

ఓవరాల్ ఛాంపియన్‌గా యంబిటిఎస్

ప్రజాశక్తి-గుంటూరు

నల్లపాడులోని ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో రెండ్రోజులపాటు నిర్వహించిన 26వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగిసింది. ముగింపు కార్యక్రమానికి గోవింద్ అండ్ సన్స్ గ్రూప్స్ అది నేత మేడా మహేంద్ర పాల్గొని విజేతలకు బహుమతి అందజే శారు. స్పోర్ట్స్ లో గవర్నమెంట్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ, గేమ్స్ విభాగంలో ఎంబిటిఎస్ చాంపియన్స్‌గా నిలవగా, ఓవరాల్ ఛాంపి యన్‌షిప్‌ను ఎంబిటిఎస్ కైవసం చేసుకుంది. కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ టి.శేఖర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ట్రోఫీ అందుకుంటున్న విద్యార్థులు

ఎన్నికల కమిషన్‌తో కలెక్టర్, ఎస్‌పి భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024, సాధారణ ఎన్నికల సన్నద్ధతపై శుక్రవారం విజయవాడలో కేంద్ర ఎన్నికల సంఘం అధి కారులు నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ పాల్గొన్నారు. జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో ఓటర్ల జాబితాలపై వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి తగిన వివరాలు సమర్పించారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కమిషన్ కు వచ్చిన ఫిర్యాదులను తేలికగా తీసుకోవద్దన్నారు. పార్టీల ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేయాలన్నారు. ఈ నెల 26 వరకు సమయం ఉన్నందున అన్ని ఫిర్యాదులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు. 2014, 2019లో జరిగిన ఎన్నికల్లో చోటుచేసుకున్న ఘటనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. పోలింగ్‌కేంద్రాల్లో జరిగిన అల్లర్లు, సిబ్బందిపై దాడిచేసిన వారిపై నమోదైన కేసుల గురించి ఆరా తీశారు. కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్, స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మేరా, అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్‌తో పాటు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరేంధిర, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, స్టేట్ పోలీస్ నోడల్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ లతో కలసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో హాజరు అయ్యారు.

30న మున్సిపల్ టీచర్ల మహాధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ టీచర్ల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 30న విజయవాడలో మహాధర్నాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బ్రాడీపేట యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ టీచర్ల జిల్లా సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రమోషన్లు, బదిలీలు, పిఎఫ్ తదితర సమస్యలపై జిల్ధా స్థాయిలో ప్రాతినిధ్యం చేసినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. కావున రాష్ట్ర స్థాయిలో జరిగే ధర్నాకు మున్సిపల్ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ మాట్లాడుతూ అడహక్ రూల్స్‌తో అయినా ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, పిఎఫ్‌పై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సదస్సులో నాయకులు యం.కోటిరెడ్డి, చిన్నయ్య, ఎస్.బసవేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న మల్లేశ్వరరావు

వివిఐటిలో అంబరాన్నంటిన యువజనోత్సవం

ప్రజాశక్తి-తెనాలి :జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో యువత ఉత్సాహం ఉరకలు వేసింది. డ్యాన్సులు, ఆట, పాటలతో సందడి చేశారు. యువత కేరింతలతో ప్రాంగణం మారుమోగింది. వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నంబూరులో రెండు రోజుల పాటు నిర్వహించిన యువజనోత్సవం వివా-వివిఐటి 2023-24 శక్రవారంతో ముగిశాయి. క్రీడలు, సాంస్కృతిక, సాంకేతిక అంశాల్లో నిర్వహించిన పోటీల్లో వివిద ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. బాస్కెట్‌బాల్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, ఖోఖో పోటాపోటీగా సాగాయి. ఆధునిక అష్టావదానం, ఫోక్ డ్యాన్స్, ఫ్లాష్‌మాబ్ వంటి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సవాల ముగింపు సభలో ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ ఎన్ఎస్ కల్యాణ చక్రవర్తి, డాక్టర్ ఎన్ గాయత్రి, కెఎల్ యూనివర్సిటీ డీన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, వివిఐటి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, సవాళ్ళను అధిగమించి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. డాక్టర్ కిషోర్‌బాబు మాట్లాడుతూ యువత సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని, భారతీయ విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం విదేశాలకు వెళ్ళినపుడు ఎదురయ్యే సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొనాలన్నారు. ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ యువజనోత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొందని, మధురమైన జ్ఞాపకాలను సొంతం చేసుకుందన్నారు. ఆయా ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, వివా వివిఐటి కన్వీనర్ డాక్టర్ కె.సత్యనారాయణ, డాక్టర్ ఎం.వై భానుమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

ప్రశంసాపత్రాలతో విజేతలు

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో పలు విద్యా సంస్థల్లో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు.

భాష్యం విద్యాసంస్థల్లో.. : భాష్యం బ్లూమ్స్ విబిసి క్యాంపస్‌లో 'స్టీమ్ ఎక్స్‌పో-2023' పేరుతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్యానా స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ రిటైర్డ్ సైంటిస్ట్ కె.ఇ.మోహిత్ కుమార్, భాష్యం ఛైర్మన్ భాషయం రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. బ్లూమ్స్ జెడ్‌ఈఒ వరలక్ష్మి, ప్రిన్సిపాల్ రేఖ పాల్గొన్నారు.

కన్న విద్యా సంస్థల్లో.. : స్థానిక ఆర్టీసి కాలనీ, వల్లూరి వారి తోటలోని కన్నా విద్యా సంస్థల్లో విద్యార్థులు మ్యాథమెటిక్స్ పజిల్స్ మోడల్స్, చార్టులు తయారు చేసి, ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కన్నా మాస్టర్, ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొని విద్యార్థుల బహుమతులు అందజేశారు.

కెఎల్‌పి స్కూల్లో.. :స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. పలువురు గణిత శాస్త్రవేత్తల చిత్రపటాలతో, గణిత సూత్రాలున్న చార్టులతో పాఠశాలను అలంకరించారు. కార్యక్రమానికి స్కూల్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, జెకెసి అసోసియేట్ ప్రొఫెసర్ కె.రామకృష్ణరావు, ప్రిన్సిపాల్ వై.రథినీ చౌదరి పాల్గొని ప్రసంగించారు.

సుమేధా హైస్కూల్లో...: స్థానిక ఎన్‌జి జిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో రామనుజన్ జయంతి సందర్భంగా వివిధ రకాల చార్టులు, నమూనాలను ప్రదర్శి ంచారు. నృత్యాలు, పాటల రూపంలో రామా నుజన్ సాధించిన విజయాల గురించి వివరించారు. స్కూల్ డైరెక్టర్ మున్న ంగి చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రజ్ఞ స్కూల్లో.. : జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాలలో తొలుత రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులకు మాథ్స్ స్పీడ్ టెస్ట్ నిర్వహించి బహుమతులు ప్రశంస పత్రాలు అందజ శారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ నాయుడు చక్రనాగ్, ఉపా ధ్యా యులు షేక్ సలీం, మస్తాన్‌రావు, కన్నా, సుధారాణి, సౌభాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్‌కళాశాలలో

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని ఎన్ఆర్ఐ ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో రామా నుజన్ జయంతి ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోటా శ్రీనివాసు విద్యార్థులకు సందేశమిచ్చారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ విభాగపు ప్రిన్సిపల్ పులి రవికుమార్, కళాశాల ఏవో సీతారామయ్య, వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి, ప్రొఫెసర్ చంద్రమౌళి, పాలిటెక్నిక్ బాగపు వైస్ ప్రిన్సిపల్ మనోహం పాల్గొన్నారు.

వడ్డేశ్వరం జడ్‌పి హైస్కూల్లో ..

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ :గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని, శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలను ఉపాధ్యా యులు నిర్వహిం చారు.కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యా యులు కాకుమాను జోజప్ప, శ్రీనివాసరావు, రామ చంద్రా రెడ్డి, సిహెచ్ వెంకటేశ్వ రరావు, ఎస్ శివకుమారి, సుందర్ రాజు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.